ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 18-9-2025 సంపుటి : 1 సంచిక :95 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఖతార్‌పై దాడి గురించి నాకు ముందు చెప్పలేదు

ఈ దాడుల గురించి అమెరికాతో ముందుగానే పంచుకున్నామని నాడు టెల్‌అవీవ్ పేర్కొనగా..యూఎస్ కూడా దాన్ని అంగీకరించింది



హమాస్ నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇటీవల ఇజ్రాయెల్ దాడులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల గురించి అమెరికాతో ముందుగానే పంచుకున్నామని మిగతా 2లో

## వేధించేందుకే అమెరికా టారిఫ్‌ల బూచి

తమతోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో, జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై చైనా తీవ్రంగా స్పందించింది.



తమతోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో , జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై మిగతా 2లో

## గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం.. ఐక్యరాజ్యసమితి నివేదిక

గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.



గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. ఇజ్రాయెల్‌లోని అగ్రనాయకులు కూడా ఈ దాడులను ప్రోత్సహించారని పేర్కొంది. మిగతా 2లో

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు



- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు
- రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు.
- రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మిగతా 2లో

## రైతుకు రూ.3, బయట రూ.32..

# ఇదేం పాలన?

### బాబు గారు... మీది 'రికార్డు' పతనం!

### ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?"

### కిలో ఉల్లి రూ.3, టమాటా రూ.1.5కు పడిపోయింది

ప్రభుత్వ కొనుగోలు హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయి

ప్రభుత్వం వెంటనే పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్

ఉల్లి, టమాటా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని, ఇందుకు చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు.

ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు

పంట ధరల పతనంలో చంద్రబాబు ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ఎద్దేవా చేశారు.

"కర్నూలులో కిలో ఉల్లి ధర కేవలం మూడు రూపాయలు, కిలో టమాటా రూపాయిన్నరకు పడిపోయింది.

ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

గత కొన్ని వారాలుగా రైతులు తీవ్ర ఆవేదనతో గగ్గోలు పెడుతున్నా, ప్రభుత్వం కనీసం కనికరం చూపడం లేదని దుయ్యబట్టారు.

ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోలేని ప్రభుత్వం ఉండి ఏం లాభమని ఆయన నిలదీశారు.



క్వింటా ఉల్లిని రూ.1,200కు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు కేవలం నామమాత్రంగానే మిగిలిపోయాయని జగన్ ఆరోపించారు. కర్నూలు మార్కెట్‌లో తూతూమంత్రంగా వేలం నిర్వహించి, కొనేవారు లేరనే అభిప్రాయాన్ని కలిగించే ప్రయత్నం చేశారని విమర్శించారు.

ఉల్లి, టమాటా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని, ఇందుకు చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు తన మిగతా 2లో

## బయటకు సుపరిపాలన, లోపల రెడ్ బుక్ పాలన



- ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఫైర్
- 2047 విజన్ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవా
- అమరావతిలో పనులు మొదలుపెట్టకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శ

ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడిపిస్తున్నారని, ఆయన మాటలకు, చేతలకు పొంతన లేదని వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. లా అండ్ ఆర్డర్‌పై కఠినంగా ఉంటామని మీడియా ముందు చెబుతున్న చంద్రబాబు, మిగతా 2లో

## ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది

### ప్రైవేట్ బీమాతో ముడిపెట్టి పథకాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

ఆరోగ్యశ్రీని చంపి యూనివర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం చేసేది మోసం

ఏడాదిన్నరగా రూ. 2500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ

ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కాంగ్రెస్ డిమాండ్



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, పేదల ఆరోగ్య సంజీవనిగా ఉన్న మిగతా 2లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్.. తమ్సా మహోగ్రరూపంతో రెడ్ అలర్ట్



ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది.

అర్ధరాత్రి దాటాక నుంచి కురుస్తున్న కుంభవృష్టితో తమ్సా నది మహోగ్రరూపంతో ప్రవహిస్తోంది.

దీంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు.

ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. అర్ధరాత్రి దాటాక నుంచి కురుస్తున్న కుంభవృష్టితో తమ్సా నది మహోగ్రరూపంతో మిగతా 2లో

## జగన్ అసెంబ్లీకి రా.. తేల్చుకుందాం

### వైసీపీ ఎమ్మెల్యేలు అందరూ రాజీనామా చేయండి.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

జగన్ నిజంగా ప్రజాస్వామ్య వాదివి, భారత రాజ్యాంగానికి కట్టుబడ్డ వ్యక్తివి అయితే ఈ సారి జరిగే ఏపీ అసెంబ్లీ సమావేశాలకు రావాలని సవాల్ విసిరారు.

నెల్లూరులో మీడియాతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు.



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ నిజంగా ప్రజాస్వామ్య వాదివి, భారత రాజ్యాంగానికి కట్టుబడ్డ వ్యక్తివి అయితే ఈ సారి జరిగే ఏపీ అసెంబ్లీ సమావేశాలకు రావాలని సవాల్ విసిరారు. నెల్లూరులో మీడియాతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు. జగన్ ఏమి అడిగినా సమాధానం చెప్పడానికి మిగతా 2లో

## విద్యార్థులకు అమ్మానాన్న ప్రభుత్వమే



- మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి , కలెక్టర్ శ్రీ బదావత్ సంతోష్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డిలు ప్రారంభించారు.
- గురుకుల విద్యార్థులకు ప్రభుత్వమే తల్లి, తండ్రి అని ఈ సందర్భంగా తెలిపారు. మిగతా 2లో

## పాక్‌తో క్రికెట్ ఆడితే బీజేపీకి నొప్పి లేదా?

### రాజ్యాంగం, సుప్రీం కోర్టు ఆదేశాలను బీజేపీ గౌరవించదు

### సుప్రీం కోర్టు మీద ఏమాత్రం గౌరవం లేదు"

### "వక్ఫ్ సవరణ చట్టంలోని సమస్యలపైన మేము పోరాడాం

వక్ఫ్ సవరణ చట్టం-2025 సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై కేటీఆర్ రియాక్ట్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ భారత రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు ఆదేశాలను గౌరవించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కామెంట్ చేశారు.

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ట్విట్టర్ వేదికగా బీజేపీ వైఖరిపై ఆయన తాజాగా ఓ సెటైరికల్ ట్వీట్ చేశారు.

ఊహించినట్లుగానే వక్ఫ్ సవరణ చట్టం-2025 పై సుప్రీం కోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వును బీఆర్ఎస్ పార్టీ స్వాగతించడంతో కొంత మంది బీజేపీ భక్తులు కలవరపడ్డారని అన్నారు.

వారు భారత రాజ్యాంగాన్ని గానీ, అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను గానీ గౌరవించరని ఎద్దేవా చేశారు.

బీజేపీ నీచమైన వైఖరి ఎప్పుడు ఇలాగే ఉంటుందని కేటీఆర్ అన్నారు.

భారత రాజ్యాంగమన్నా.. సుప్రీంకోర్టు అన్నా.. బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ భారత రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు ఆదేశాలను గౌరవించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మిగతా 2లో

వక్ఫ్ సవరణ చట్టం 2025 పై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. ఈ చట్టంలోని వివాదాస్పద నిబంధనలపై బీఆర్ఎస్ మొదటి నుంచి తన ఆందోళనలను గట్టిగా వినిపించిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



## ప్రభుత్వం యూరియా సమస్యలు పట్టించుకోవడం లేదు




- స్టేషన్ ఘనపూర్ సొసైటీ వద్ద యూరియా కోసం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య స్వయంగా క్యూ లైన్‌లో నిలబడ్డారు.
- యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయన ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.టోకెన్ లు ఇచ్చిన యూరియా దొరకడం లేదని రోజుల తరబడి ఉండాల్సి వస్తుందని, రైతులు మాజీ ఎమ్మెల్యేకు వివరించారు.

# జిల్లా సమీక్షా సమావేశమునకు హాజరైన కాంగ్రెస్ నేతలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)



తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మరియు నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు అధ్యక్షతన తిరుపతి నగరం నందు నిర్వహించడం జరిగినది. ఈ సమీక్ష సమావేశం నందు ఓట్ చోర్ పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజలలోకి ఏ విధంగా తీసుకుని వెళ్లాలి, ఎన్.డి.ఎ కూటమి ప్రభుత్వం ఓట్ల చోరీ కి ఏ విధంగా పాల్పడుతుంది ఈ.వి. ఎం ద్వారా ఓట్ల చోరీ ఏ విధంగా జరుగుతుంది ఈ ఓట్ల చోరి ప్రజలకు తెలిసే విధంగా ప్రజలను చైతన్యపరిచి రాబోవు రోజుల్లో బ్యాలెట్ బాక్స్ ఓటింగ్ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమం ఉండాలని తెలిపారు. అదేవిదంగా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజలకు సమాన హక్కులు కల్పించుటలో భాగంగా ప్రతి ఒక్కరికి ఓట్లను రాజ్యాంగం వల్ల కలిగిందని అటువంటి ఓట్లను కూటమి ప్రభుత్వం ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ప్రజల కోరిక మేరకే ప్రభుత్వాలు కొలువు అవుతాయని కానీ ఈ కూటమి ల ద్వారా ప్రభుత్వాలు ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను కూని చేస్తున్నారని ఈ ఓట్ల చోరీ పై కాంగ్రెస్ పార్టీ న్యాయం జరిగే వరకూ పోరాటం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసీసీ ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ మురళి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బల్ల హరి, శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాబు, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, కేకేసి జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి లో మోడీ జన్మదినాన - అన్నదాన సేవ

డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో విశేషంగా జరిగిన కార్యక్రమం



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ - మద్దిమడుగు మునిరత్నం)

శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ అమరజ్యోతి కళ్యాణమండపం వద్ద బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు అన్నదానంలో భాగస్వాములయ్యారు. ప్రజలతోపాటు యువత, మహిళలు, వృద్ధులు విశేషంగా హాజరై మోడీపై తమకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు.

కార్యక్రమం నుద్దేశించి డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ, "నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. సాధారణ కుటుంబం నుండి ఎదిగి దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్న మోడీ నిరాడంబరతకు, ప్రజాసేవకు ప్రతీక. ఆయన జీవితం మొత్తం పేదల కోసం, రైతుల కోసం, యువత కోసం, మహిళల అభ్యున్నతి కోసం అంకితం అయింది. ప్రధాని చేపట్టిన సంక్షేమ పథకాలు కోట్లాది ప్రజల జీవితాలను మార్చాయి" అని కొనియాడారు. అలాగే మోడీ శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించేందుకు నిరంతర కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వం వల్ల ప్రపంచ వేదికపై భారత్ గౌరవనీయ స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. ప్రజా సేవ పట్ల అచంచల విశ్వాసం కలిగిన మోడీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను అనుసరించి దేశాభివృద్ధి పథంలో నడవాలని డాక్టర్ చంద్రప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు డాక్టర్ చంద్రప్ప చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, మోడీ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, హెల్పింగ్ హాండ్ స్ వ్యవస్థాపకులు మునీర్ భాష ,బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, అరుణ, లతా, పోలింగ్ బూత్ సభ్యులు జ్యోతి, రవళి, శ్రీమతి కళ్యాణి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# కావలి ఆర్టీవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి . మురళీధర్

కావలి : గాయత్రి వార్తలు



బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తగు భద్రతా చర్యలు తీసుకోవాలని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు...

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణ
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..

గాయత్రి వార్తలు:
కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,96 మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్ లను అందజేయడం జరిగింది.



ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్త్రాద్రి,సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్,ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

# షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

- పేదవారికి అండగా నిలిచిన షబ్బీర్ అలీ ఫౌండేషన్
- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి కెలోత్ స్వామి నాయక్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాజు నాయక్

గాయత్రి వార్తలు:
కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎల్లంపేట గ్రామం వెనుక తండా జీపీ కి చెందిన భూక్యా రూప్సింగ్ నాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో



బాధపడుతు ఐదు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది , అ కుటుంబానికి అండగా షబ్బీర్ అలీ ఫౌండేషన్ నిలిచింది, ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచారా కార్యదర్శి కెలోత్ స్వామి నాయక్, కాంగ్రెస్ మండల యూత్ జనరల్ సెక్రెటరీ భూక్యా రాజు నాయక్, మాజీ సర్పంచ్ దేవీసింగ్, ఉప సర్పంచ్ రెడ్డి, శ్రీరామ్, బలరాం, భాస్కర్, సేవ్యా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ప్రచార కార్యదర్శి స్వామి నాయక్ మాట్లాడుతూ రాబోయే స్థానికి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంచి మెజారిటీ సాధించి

మాచారెడ్డి ముద్దు బిడ్డ కామారెడ్డి నియోజకవర్గ రథసారథి షబ్బీర్ అలీ పేరు నిలబెట్టుకోవాలని అన్నారు, గడిచిన పన్నెండు సంవత్సరాలలో కనిపించని అభివృద్ధిని ప్రజా ప్రభుత్వం ఏర్పడకా ఇరువై నెలలో 69 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే. అదేవిధంగా ఒక నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున రాష్టం అంతటా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని, మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంపులు, మహిళా కార్మికులకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం జరిగింది. అలాగే మరెన్నో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

# హైదరాబాద్ విమోచన అమరుల త్యాగాలు చిరస్మరణీయం

- నిజామాబాద్‌లో హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం

గాయత్రి వార్తలు:
హైదరాబాద్ విమోచన కోసం పోరాడిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని 12 (టి) బెటాలియన్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ అన్నారు.మంగళవారం నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్ను ఆయన ప్రారంభించారు.సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ "రామ్‌జీ గోండు, కుమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు తదితర వీరుల ఫోటోలు ఏర్పాటు చేశాం. బైరాన్‌పల్లి ఘటన, పరకాల మరణకాండ, బ్రిటిష్ సైన్యంపై తిరుగుబాటు, ఆపరేషన్ పోలో వంటి ఘట్టాలను కూడా ప్రదర్శనలో ఉంచాం. ఈ నెల 18 వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుంది" అని తెలిపారు.

**విద్యార్థులకు బహుమతులు**

విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

**పాల్గొన్నవారు**

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్ మోహన్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి ఎస్.కె.రసూల్ బీ, పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ సూపరింటెండెంట్ కే.జనార్ధన్ రెడ్డి, జిల్లా యువజన అధికారి శైలీ బెల్లాల్, ఆల్ ఇండియా రేడియో అధికారి మోహన్ దాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.రంగ రత్నం, కళాశాల పిఆర్ఓ డాక్టర్ దండు స్వామి, చరిత్ర విభాగపతి రమేష్ గౌడ్, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం.రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, సీబీసీ ఏపీఏ రషీద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగాలు ఎంపికలు

కావలి : గాయత్రి వార్తలు

స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు ఈసీఈ విభాగ చెందిన విద్యార్థులకు దేశంలోనే పేరు పొందిన కంపెనీ టాటాటెలి కమ్యూనికేషన్ సంస్థ బెంగళూరు వారు మంగళవారం నాడు ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులకు మూడు రౌండ్ల ఎంపిక పరీక్షల్లో 25 మంది విద్యార్థులు పాల్గొనగా ఫైనల్ రౌండ్ లో 8 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధి డిబిఎస్ యాజమాన్యానికి తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ బహుళ జాతీయ కంపెనీ టాటాటెలి కమ్యూనికేషన్ వారు ఆ కళాశాల విద్యార్థులను ఉద్యోగులుగా ఎంపిక చేయటం హర్షనీయమని వారి వార్షిక వేతనం 2.8 లాక్స్ ఉంటుందని వారి భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తుగా ఉండాలని ఆశిస్తూ ఉద్యోగ నియమక పత్రం అందజేసి విద్యార్థులను అభినందించారు. ఇదేవిధంగా గొప్ప బహుళ జాతి కంపెనీలను కళాశాలకు ఆహ్వానించి నూరు శాతం ఉద్యోగిత లక్ష్యంగా ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఇప్పిచ్చి వెళ్లే విధంగా సంస్థ పనిచేస్తుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ కళాశాల నూరు శాతం ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో విద్యార్థులు ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని టాటా టెలి కమ్యూనికేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



ఇకముందు కూడా కళాశాలలో వీరి వీరిగా కంపెనీలు తీసుకుని వచ్చి విద్యార్థులను ఉద్యోగులుగా బయటకు పంపుతామని విద్యార్థిని విద్యార్థులు తమ నైపుణ్యాలను ఉపయోగించుకొని ఉద్యోగం సాధించే దిశగా ప్రయత్నం చేయాలని కళాశాల ఆశయాన్ని తల్లిదండ్రుల కోరికలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు , ఈసీఈ. హెచ్ ఓ డి. వేణుగోపాల్ గారు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:

శ్రీకాళహస్తి పట్టణం మిట్టకండ్రిక వద్ద బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరోకరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మోటార్ సైకిల్ నడుపుతున్న రాజ్ కిరణ్ (30) ఎయిర్‌పోర్ట్‌లో విధులు నిర్వహించేవాడు. అతని వెనుక సీట్లో మహేష్ అనే వ్యక్తి ప్రయాణిస్తున్నాడు. ఇద్దరూ శ్రీకాళహస్తి నుండి తిరుపతి వెళ్తుండగా, మార్గమధ్యంలో ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో రాజ్ కిరణ్ అక్కడికక్కడే మృతి చెందగా, మహేష్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. టాటా ఏస్ వాహనాన్ని నడిపిన జగదీష్పై శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



# మోడీ జీవితంపై బయోపిక్
## నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్



మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోదీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు. ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే -టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సంధ్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.

# లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా
## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు- తెలుస్తోంది.

# బర్ఫీ మూవీ సెట్‌లో దర్శకుడి తీరు బాధించింది
## ఆనాటి అనుభవం పంచుకున్న నటి ఇలియానా



టాలీవుడ్‌లో ఒక్కప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన గోవా బ్యూటీ- ఇలియానా, తెలుగు సినిమాలకు దూరంగా ఉండి చాలా కాలం అవుతుంది. అనంతరం కోలీవుడ్, బాలీవుడ్‌లలో కొన్ని చిత్రాలు చేసిన ఆమె, తన విదేశీ ప్రియుడిని వివాహం చేసుకుని ఇద్దరు పిల్లల తల్లిగా కొత్త జీవితం ప్రారంభించింది. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగతం, వృత్తిగతం ఇలా అనేక విషయాలను పంచుకుంది. అందులో ముఖ్యమైన అంశం ఆమె తొలి హిందీ చిత్రం బర్ఫీ సమయంలో ఎదుర్కొన్న చేదు అనుభవం.ఇలియానా మాట్లాడుతూ.. ' 'బర్ఫీ' మూవీ సెట్ లో దర్శకుడు అనురాగ్ బసుతో నాకు ఒకసారి ఘర్షణ ఎదురైంది. ఆ రోజు చాలా హ్యాపీగా సెట్‌కి వెళ్లాను. కానీ అప్పటికే బసు సర్ మానసికంగా బాగోలేరు, ఏదో టెన్షన్‌లో ఉన్నారు. నేను వెళ్ళగానే నాపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దాంతో నేను షాక్ అయ్యాను. నిజంగా చాలా బాధపడ్డాను. ఆ సమయంలో 'దాదా.. వినండి.. నేను ఈ పాత్రకు సరైన దానిని కాదని మీరు అనుకుంటే.. నా వర్క్ విషయంలో మీరు సంతోషంగా లేకుంటే నేను వెళ్ళిపోతాను. నేను మీ పై దావా వేయబోవడం లేదు. నేను వెళ్తున్నానని చెప్పాను. ఒక దశలో ఏడుస్తూ నిర్మాతకు కాల్ చేయాలనిపించిన సందర్భం కూడా ఉన్నాయి. కానీ తర్వాత పరిస్థితులను అర్థం చేసుకుని, అనురాగ్ బసుతో ఎలాగోలా అడ్జస్ట్ అయి సినిమా పూర్తి చేశా. చివరికి బర్ఫీ చిత్రానికి జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వంగా అనిపించింది' అని ఇలియానా పేర్కొంది. క్రియేటివ్ రంగంలో ఎవరికైనా ఏమి నచ్చుతుందో, ఏమి నచ్చదో చెప్పలేం. కానీ ఆ అనుభవం నాకు బలాన్ని ఇచ్చింది అని కాన్ఫిడెంట్‌గా వెల్లడించింది.



# గుడ్ బ్యా అగ్లీపై ఇళయారాజ కేసు
## కోర్టు ఆదేశాలతో నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగింపు



అగ్రకథానాయకుడు అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ని నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించారు. ఈ సినిమా విషయంలో వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు దీన్ని తొలగించినట్లు నెట్‌ఫ్లిక్స్ పేర్కొంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో అజిత్ కుమార్ నటించిన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్‌లో ఆదరణ సొంతం చేసుకున్న అనంతరం మే8న నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. అయితే ఈ చిత్రంలో అనుమతి లేకుండా తన పాటలను ఉపయోగించారని ఆరోపిస్తూ ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కోర్టులో పిటిషన్ వేశారు. ఇది కాపీరైట్ చట్టానికి విరుద్ధమని, వాటిని తొలగించాలని, పాటలు ఉపయోగించినందుకు తగిన పరిహారం ఇవ్వాలని ఇళయరాజా కోరారు. దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఆయన పాటలను సినిమాలో ప్రదర్శించొద్దంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీ-వల ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి మీడియాతో మాట్లాడుతూ.. తాము విడుదలకు ముందే అన్ని పర్మిషన్లు తీసుకున్నట్లు చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా పాటలను ఉపయోగించామన్నారు.

# శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా



# వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ



యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీ-వల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు.తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు- సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు- తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు-ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు- చెప్పారు.

# టాలెంట్ ఉంటే అవకాశం అదే వస్తుంది ఎవరైనా హీరోలు కావచ్చన్న మంచు మనోజ్



ఇండస్ట్రీలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన మిరాయ్ చిత్రం భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నేను పోషించిన మహావీర్ లామా పాత్రపై ఆమెకు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే మా అక్క కూడా నాకు ప్రశంసలు అందించింది. కుటుంబసభ్యులతో కలిసి ఈ సినిమా చూడటం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అని మనోజ్ తెలిపారు. అభిమానుల మద్దతు గురించి మాట్లాడుతూ, నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుతున్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని గర్వంగా చెప్పగలను అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గురించి ప్రస్తావిస్తూ, ఇండస్ట్రీలో ఇలాంటి నిర్మాతలు చాలా అరుదు. రాజీపడకుండా సినిమాలు చేస్తున్నారు అని ప్రశంసించారు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకు మాత్రమే కాదు, ఎవరైనా హీరో కావచ్చు. మౌళీ, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను చేస్తాను. ఆ తర్వాత మా మిరాయ్ సంచలనం సృష్టిస్తోంది. అలాగే కిష్కింధ పూరి కూడా విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు హిట్ అవ్వగలవని నిరూపించాం అన్నారు. అలాగే రానున్న ఓజీ గురించి మాట్లాడుతూ, ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీకి మర్చిపోలేనిది. పవన్ కళ్యాణ్ గారి ఓజీ కొత్త రికార్డులు సృష్టిస్తుంది అని మనోజ్ ధైర్యంగా చెప్పుకొచ్చారు.



# జాన్వీ హోమ్ బౌంట్ ట్రైలర్ విడుదల

బాలీవుడ్ నటులు ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్, విశాల్ జేత్వా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'హోమ్‌బౌండ్'.. ఈ సినిమాకు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించగా.. కరణ్ జోహార్ నిర్మించాడు. హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు మార్టిన్ స్కోర్సెస్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు. ఈ చిత్రం విడుదలకు ముందే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి ఎట్టకేలకు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చందన్ కుమార్ (విశాల్ జేత్వా), మహ్మద్ షోయబ్ (ఇషాన్ ఖత్తర్) అనే ఇద్దరు చిన్ననాటి స్నేహితులు జీవితాల కథ ఆధారంగా వచ్చింది. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన వీరిద్దరూ మంచి జీవితం కోసం ఆరాటపడుతుంటారు. వారికి సమాజంలో ఎదురయ్యే వివక్ష పేదరికం నుంచి బయటపడి దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో పోలీసు ఉద్యోగం కోసం ఇద్దరూ ప్రయత్నిస్తారు. పోలీసు విభాగంలో 2.5 మిలియన్ల మంది దరఖాస్తుదారులలో కేవలం 3,500 మంది మాత్రమే ఎంపికయ్యే అవకాశం ఉన్నప్పటికీ, యూనిఫాం ధరించి, గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని కలలు కంటారు. అయితే చందన్ పరీక్షలో ఉత్తీర్ణుడైతే, మహ్మద్ విఫలమవుతాడు. చందన్ తన ఉద్యోగ నియామకం కోసం ఆత్రుతగా ఎదురు చూస్తుండగా, మహ్మద్ ఒక ఎలక్ట్రానిక్స్ డీలర్ వద్ద పనిలో చేరి, తన హిందూ సహోద్యోగుల గౌరవాన్ని పొందేందుకు ప్రయత్నిస్తాడు. 2020లో కోవిడ్-19 విజృంభించి, దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన సమయానికి, ఈ ఇద్దరు యువకుల జీవితాలు విడిపోయి, మళ్లీ కలుసుకుంటాయి. ఈ ప్రయాణంలో, వారి స్నేహం, ఆశలు, నిరాశలు, సామాజిక అసమానతలు, వ్యక్తిగత పోరాటాలు వంటి అనేక అంశాలను దర్శకుడు నీరజ్ ఘైవాన్ తెరపై చూపించాడు. అట్టడుగు వర్గాల ప్రజలు గౌరవంగా, ఆనందంగా జీవించడానికి పడే కష్టాలను ఈ చిత్రం ఎంతో సున్నితంగా, వాస్తవికంగా చిత్రీకరించింది. జాన్వీ కపూర్ పోషించిన సుధా భారతి పాత్ర కూడా కథలో కీలకమైనది.